WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం

జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 114 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 3 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

బీఎల్ఓలు ప్రజాస్వామ్యానికి పిల్లర్లు

- మన ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకం
- భారత ఎన్నికల ప్రక్రియ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైనది
- "భారత ఎన్నికల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది
- వీరు ఉత్సాహవంతులు, చురుకైనవారు, అలసట ఎరగకుండా పనిచేస్తారు
- భారతదేశంలో ఓటర్ల జాబితాను ఈ బూత్ స్థాయి అధికారులు తయారు చేస్తారు.
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

ఇది సహాయం కాదు

నైతిక బాధ్యత వహించాల్సిందే

- భారత్, చైనా, అమెరికా నుంచి పరిహారం డిమాండ్ చేస్తున్న నేపాల్
- భారత్, అమెరికా, చైనా నుంచి వాతావరణ నష్టాలకు పరిహారం కోరుతున్న నేపాల్
- సహాయం కాదు నైతిక, చట్టపరమైన బాధ్యత అని విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు
- వరదల్లో 1000 దాటిన మృతుల సంఖ్య

తెగని పంచాయితీ!



- హైకమాండ్ నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ
- ఢిల్లీలో రోజంతా భేటీల మీద భేటీలు
- తొలుత మహేశ్‌గౌడ్, మీనాక్షితో కేసీ వేణుగోపాల్ సమావేశం
- సుస్మిత వ్యాఖ్యలతో ప్రభుత్వం, పార్టీలో గందరగోళం నెలకొందన్న పీసీసీ చీఫ్...
- అనంతరం సీఎంతో కలిసి ఖర్గే వద్దకు వెళ్లిన నేతలు
- సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలన్న రేవంత్, మహేశ్!
- అందరూ వెళ్లిపోయాక ఏఐసీసీ అధ్యక్షుడితో సురేఖ భేటీ
- తాజా పరిణామాలు, సీఎం కుటుంబ సభ్యుల అవినీతి, భూకబ్జాలు తదితర అంశాలపై నివేదిక!
- మీనాక్షితోనూ భేటీ.. తనను మంత్రివర్గంలో కొనసాగించాలని వినతి
- సురేఖ మీడియాతో మాట్లాడిన తర్వాత ఖర్గేతో మళ్లీ రేవంత్ భేటీ

న్యూఢిల్లీ

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారం ఢిల్లీ వేదికగా మరింత ముదిరింది. వివాదం అధిష్టానం వద్దకు చేరినా బుధవారం ఏమీ తేల్లేదు. సురేఖపై చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తుండగా..మరోవైపు సురేఖ కూడా తన వాదన గట్టిగా విన్పించారు. పైగా హైకమాండ్ పెద్దలతో భేటీ తర్వాత కూడా ఏమాత్రం తగ్గనట్టుగా వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ వేదికగా బుధవారం రోజంతా నేతల వరుస భేటీలు జరిగాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా సీనియర్

డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట

కేటీఆర్ మాటలన్నీ పచ్చి అబద్ధాలు

- "ఎన్నికల్లో చెప్పిన మాటను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదు
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గెలిచినా బీఆర్ఎస్ మేల్కొవడం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కేసీఆర్ రాజీనామా చేస్తే
తట్టుకొనే దమ్ముందా?



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సూటిప్రశ్న
- కేసీఆర్ రాజీనామాతో ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ ఇచ్చింది
- మా అధినేతే లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి వచ్చేది కాదు
- ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ సీఎంగా అసెంబ్లీకి వస్తారు
- రాష్ట్ర సంపద కోసం కుక్కల్లా సీఎం, మంత్రుల కొట్లాట
- చంద్రబాబుకు చెంచాగిరీ చేస్తూ తెలంగాణ జలాల అప్పగింత
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జిషీట్ విడుదల

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు రాజీనామాలు కొత్త కాదని.. ఆయన రాజీనామాతోనే ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు గుర్తుచేశారు. కేసీఆర్ లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి ఉండేది కాదన్నారు. కేసీఆర్‌ను రాజీనామా చేయాలనే నైతిక అర్హత రేవంత్‌కు లేదన్నారు. కేసీఆర్ రాజీనామా చేస్తే రేవంత్‌రెడ్డి లాంటి అర్భకుడికి తట్టుకొనే శక్తి ఉందా?

అయోధ్య ట్రస్టు తొలి సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా

- అయోధ్య రామ మందిర ట్రస్ట్‌కు తొలి సీఈఓగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా
- సీఈఓ నియామకంతో పాటు ట్రస్ట్ పరిపాలనలో మరో కీలక మార్పు
- సీఈఓతో పాటు ముగ్గురు కొత్త ట్రస్టీల నియామకం
- సీఈఓకు విస్తృత అధికారాలు

డిసెంబర్‌లో ఎన్నికలు

- రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం
- డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన
- అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం
- వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని తీసుకోనున్న నిర్ణయం
- ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతుండటంతో అధికారులు దానిపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు.

హైదరాబాద్

తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జీహెచ్ఎంసీని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్‌గా పునర్‌వ్యవస్థీకరించడం, 'సర్' ప్రక్రియ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకోనున్నారు.తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబరు నెలలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు



వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికి చెరపని ముద్ర దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అధ్యాయం

కోట్లాది మందికి ఆపద్బాంధవుడిగా నిలిచి,
ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైయస్ఆర్
చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం
గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు
టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కేపిహెచ్బి బస్స్టాండ్లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, బాలాజీనగర్ లో డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన నాయకుడు వైఎస్సార్. ఆయనను కోల్పోయి 17 ఏళ్లు గడిచినా ప్రజల మనసుల్లో ఆయనపై ఉన్న అభిమానం మాత్రం చెరిగిపోలేదు అని అన్నారు. వైయస్ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేటికి చెరపని ముద్ర దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అధ్యాయం అని అన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహత్తర పథకం ఆరోగ్య శ్రీ. కోట్లాది మంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు బరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్. ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైయస్ఆర్. 108,104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ లాంటి ఎన్నో పథకాలు నేటికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జీవితంలో ఆఖరి గంటలు కూడా ప్రజా సంక్షేమం గురించే అలోచించిన మహానేత వైయస్ఆర్ అని అన్నారు. వైయస్ఆర్ ఆశయాలు, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కేపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, ఖైత్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణి కుమార్, జహింగీర్,

బచ్చు మల్లి, కల్పన, వాణి, సుజాత, యాదగిరి, జిబిన్, పిడికిటి గోపాల్ చౌదరి, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

కూకట్ పల్లి కెపిహెచ్బీ టెంపుల్
బస్స్టాప్లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత వైఎస్ఆర్
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు
కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బీ టెంపుల్ బస్స్టాప్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా బండి రమేష్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక కార్యక్రమాల ద్వారా వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని బండి రమేష్ పేర్కొన్నారు.

వైఎస్ఆర్ చూపిన ప్రజాసేవా స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజాపా లనను కొనసాగిస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పేదలు, రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని బండి రమేష్ తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర, కెపిహెచ్బీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, ఖైతలాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నాగార్జున, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్పుత్, సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గంధం రాజు, ఫణీంద్ర, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్ తదితర ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు
నచ్చి ప్రతి పక్ష పార్టీల నాయకులు జనసేన వైపు మొగ్గు
జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుంది
జనసేన పార్టీ జాయిన్ కమిటీ సభ్యులు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలని 5 వ ఫేస్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కుకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి, మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోపాల్ నగర్ లో యూత్ ఫోర్స్ వారు నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొని రక్త దాన శిబిరంని ప్రారంభించి జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ జనసైనికులు, కళ్యాణ్ అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో రాత్రి నుండి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్నారని, జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుందని, పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి పాలక, ప్రతి పక్ష పార్టీల నుండి చోటా, బడా నాయకులు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ కు డబుల్ బొనంజా

ఖమ్మం : ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ.24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ.23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ.242 పెరిగి రూ.24,025కు చేరింది. పెరిగిన ధరను ఆగస్టు నెలకు వర్తింపజేయనున్నట్లు టీజీ ఆయిల్ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి వెల్లడించారు.

బడుగు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా, తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం, పాపిరెడ్డినగర్ లో గల వైయస్సార్ విగ్రహానికి పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్ర రెడ్డి, సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, కె.రమణా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఊట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక కార్యక్రమాల ద్వారా వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, మల్లికార్జున్, రాజేందర్, సుదర్శన్, ప్రసాద్, ప్రమోద్, ప్రభాకర్, ఆంజనేయులు, సత్య, విక్కీ, సునీల్, సులోచన తదితరులు పాల్గొని వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై డీజీపీకి ఫిర్యాదు

కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు

తెలుగుజ్యోతి హైదరాబాద్ సెప్టెంబర్ 2:

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ నాయకులు డీజీపీకి ఫిర్యాదు చేశారు. బుధవారం హైదరాబాద్ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ ను కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యత గల పోలీస్ ఉద్యోగంలో ఉండి మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పార్టీ నాయకులు నరేందర్ యాదవ్, మనోజా గౌడ్, నరేశ్ ప్రజాపతి, మహేందర్, ఆర్ వీఆర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రజా సేవలో మరో ముందడుగు విద్యాభివృద్ధికి అట్టేపల్లి రామప్రభు కీలక నిర్ణయం..

స్టాలిన్ నగర్ పాఠశాలకు వాలంటీర్ ఉపాధ్యాయురాలిగా గంగోలు భవిత నియామకం..

తెలుగుజ్యోతి, మియాపూర్ సెప్టెంబర్ 2:

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు విద్యాభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తూ అట్టేపల్లి రామప్రభు మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్టాలిన్ నగర్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు గంగోలు భవితను వాలంటీర్ ఉపాధ్యాయురాలిగా అట్టేపల్లి రామప్రభు చైర్మన్ అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి. విద్య కోసం ఏ విద్యార్థి ఇబ్బంది పడకూడదు. ప్రజలకు అవసరమైన చోట అండగా నిలవడమే మా లక్ష్యం సేవ అనేది ప్రచారం కోసం కాదు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రజలకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉచిత అంబులెన్స్ సేవలు, అత్యవసర సమయాల్లో ప్రజలకు సహాయం, మహిళలు మరియు ప్రమాద బాధితులకు అత్యవసర రవాణా సహాయం, అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు విద్యా పరమైన సహకారం, పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు వంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి సాధ్యమైన పరిష్కారాలు చూపిస్తూ ముందుకు సాగుతున్న అట్టేపల్లి రామప్రభు.. ప్రజాసేవే లక్ష్యంగా, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి. నాగేశ్వర్, ఎస్. తిరుపతియమ్మ, ఎన్. సుష్మ లతో పాటు స్టాలిన్ నగర్ కాలనీ వాసులు మోహన్, దస్తప్పా, ప్రదీప్, సాయి గౌడ్, కోటంగారి శ్రీను, శరత్, రఘు గౌడ్, శేఖర్ ముదిరాజ్, భాగ్యమ్మ వెంకటస్వామి, నర్సింహ, శ్రీకాంత్, శివ, కమల్, వేదాంత్, సతేష్, గని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అట్టేపల్లి సోమేశ్వర్, అదప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, అట్టేపల్లి చరణేష్, హరి బాబు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నలేని కృషి చేసిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత, జన హృదయాల్లో చెరగని ముద్రవేసి దివికెగిసిన నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో వై.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజేశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, రచ్చబండ లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి పేదవాడి గుండెలో ఆయన బ్రతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, పోశెట్టిగౌడ్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, లింగం, సుధాకర్, శ్యామ్, ఇస్మాయిల్, ఖలీమ్, ఖాజా, గౌస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తా... పెచ్చెట్టి మురళి రామకృష్ణారెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని కాలేయ మార్పిడి కి సంబంధించి వ్యాధితో బాధపడుతున్న బాలుడికి బీసీ యువసేన జాతీయ అధ్యక్షులు, శేర్లింగంపల్లి నియోజకవర్గం జనసేన నేత పెచ్చెట్టి మురళి రామకృష్ణారెడ్డి అండగా నిలిచారు. కూకట్ పల్లి సిబిసిఐడి కాలనీలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమురి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బాలుడి తండ్రికి 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణలో మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళనున్నామని రాబోయే కార్పొరేషన్ తో పాటు 2029 లో జరగబోయే ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీ చేసి ఎమ్మెల్యేలను గెలిపించుకొని పవన్ కళ్యాణ్ కు బహుమతిగా అందజేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఎందరో ఇండ్లలో ఆయన వెలుగులు నింపారని రెండు ఏళ్లలోనే ఇంత చేస్తే ముఖ్యమంత్రిగా ఆయన ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆ దిశగా జనసైనికులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నేమురి శంకర్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

ఫతేనగర్ సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్‌కు కంచి మహేందర్ వినతి

బ్రిడ్జి నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి

అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తా.. ఎంపీ ఈటెల రాజేందర్

బాలానగర్, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ తీసుకెళ్లారు. ఫతేనగర్‌లో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్‌కు స్థానిక సమస్యలను కాంచి మహేందర్ వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం కోరిన కాంచి మహేందర్

ఫతేనగర్‌లో చాలాకాలంగా స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్రిడ్జి సమస్యను కాంచి మహేందర్ ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. వంతెన సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ కూడా సమస్య తీవ్రతను ఎంపీకి వివరించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందని వారు కోరారు. స్థానికుల సమస్యలను సావధానంగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ, బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

శ్మశానవాటిక సమస్యలపై ఎంపీకి వివరాలు

అనంతరం కాంచి మహేందర్‌తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పాత విమానాశ్రయం ప్రాంతంలోని శ్మశానవాటికను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో శ్మశానవాటిక అభివృద్ధి కోసం కొన్ని పనులు ప్రారంభమైనప్పటికీ అవి పూర్తికాకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రాలేదని కాంచి మహేందర్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపడం లేదని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. శ్మశానవాటికలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎంపీని కోరారు.

అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం.. ఈటల రాజేందర్

స్థానిక సమస్యలపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసిన కాంచి మహేందర్‌కు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో బీజేపీ సీనియర్ నాయకులు, ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ఆధారాలతో సహా బయటపడతాం

కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి 1000 రోజులు దాటిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదు

బోయిన్‌పల్లిలోని స్థలాలను 22ఏ పరిధిలోకి తెచ్చి పేదలను కబ్జాదారులుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారు

ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.5 లక్షలు బాకీ ఉంది

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

వంద రోజుల్లో అమలు చేస్తామంటూ 420 బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు దాటినా ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా వంచించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దమ్ము ధైర్యం ఉంటే ఎవరు పనిచేశారో, ఎవరు చేయలేదో ప్రజల సమక్షంలోనే తేల్చుకుందామని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు.

ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ప్రజలకు తిప్పలు తప్పడం లేదన్నారు. రూ.4 వేల పింఛను, ఒంటరి మహిళలకు నెలకు రూ.2,500, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం వంటి హామీలు

ఏమయ్యాయని నిలదీశారు. గతంలో కేసీఆర్ పాలనలో కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రూ.5 భోజనం, ఆడబిడ్డలకు గౌరవంగా బతుకమ్మ చీరలు అందించామని, నేడు ఆ సంక్షేమాన్ని కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమంటూ ప్రచారం చేసుకుంటూ మరోవైపు వారి కుటుంబాలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. గత మూడేళ్లలో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.72 వేల వరకు బాకీ పడిందని, ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.5 లక్షలు బాకీ ఉందని పేర్కొంటూ ఈ వివరాలతో కూడిన 'బాకీ కార్డు'ను ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని స్పష్టం చేశారు. తమ హయాంలో బోయిన్‌పల్లి అభివృద్ధికి రూ.150 కోట్లు ఖర్చు చేశామని, రూ.100 కోట్లతో తాగునీటి వ్యవస్థను పటిష్టం చేసి 20 వేల లీటర్ల ఉచిత నీరు అందిస్తే.. నేడు ప్రజలకు నీటి బిల్లులు పంపుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 44

లక్షలతో అంబులెన్సులు సమకూరిస్తే తన ఫోటోలను తొలగించడం కాంగ్రెస్ చిల్లర రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. బోయిన్‌పల్లిలో మెజారిటీ స్థలాలను 22ఏ పరిధిలోకి తెచ్చి స్థానిక ప్రజలను, పేదలను కబ్జాదారులుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ఆధారాలతో సహా బయటపెడతామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయిని పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, హరినాథ్, ఇర్ఫాన్, మక్కాల నర్సింగ్ రావు, నరేందర్ గౌడ్, ఎజాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మధిరలో తహసిల్దార్ కార్యాలయం వద్ద లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ ధర్నా...

420 అడుగుల ఫ్లెక్సీతో కాంగ్రెస్ 420 మేనిఫెస్టోలోని అబద్ధపు హామీలపై మధిర పురవీధుల్లో భారీ ప్రదర్శన...

బైక్ ర్యాలీతో ఫ్లెక్సీ ర్యాలీతో కధం తొక్కిన బిఆర్ఎస్ శ్రేణులు...

కాంగ్రెస్ ఆరు హామీలపై ఎండగట్టిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు...

మధిర ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క 6 హామీల కార్డు ను ఎన్నికల సమయంలో ఇచ్చి ఇది ప్రతి ఒక్కరూ దాచి పెట్టుకోవాలని చెప్పారని అంతే కాకుండా ?100 స్టాంపు పేపర్ పై హామీ వ్రాయించి ఇచ్చారని ఈ విధంగా మోసం చేయడంలో బట్టి విక్రమార్క ముందున్నారని ప్రజలు మోసపోయారని కాబట్టి ఆ హామీ కార్డును కాంగ్రెస్ బాకీ కార్డుగా పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎంత బాకీ ఉన్నదో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రజలకు అభిమానులకు వివరించి ప్రతి కాంగ్రెస్ నాయకుల్ని నిలదీసి తమకు రావలసిన బాకీని వసూలు చేసుకోవాలని చెప్పారు.అలాగే పుట్టిన బిడ్డకు ఇవ్వవలసిన కెసిఆర్ కిట్ వద్ద నుండి విద్యార్థులకు ఫీజ్ కార్డులు యువతులకు 2500 విద్యార్థినలకు స్కూటీలు వివాహం అయిన వారికి కెసిఆర్ ఇచ్చిన లక్ష 16 వేల తో పాటుగా తులం బంగారం ఆసరా పెన్షన్ 4000 పెంచుతానని దివ్యాంగులకు 6000 చేస్తానని రైతులకు 15000 ఇస్తానని రైతు కూలీలకు 15000 ఇస్తానని ఆటో వాళ్లకు 10000 ఇస్తానని ఇలా ప్రతి ఒక్క రంగాన్ని ప్రతి ఒక్క

వయసు ఉన్న వారిని కాంగ్రెస్ పార్టీ తన అబద్దాలతో మోసం చేసిందని దుయ్యబట్టినారు కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా వంద రోజుల్లో హామీలు అమలు చేస్తాను అని చెప్పి ఈ రోజుకు సరిగ్గా వెయ్యి రోజులైంది అని వీళ్ళు ఇంకా కూడా అబద్దాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మీ పప్పులు ఉడకవు అని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో లింగాల కమల్ రాజు తో పాటుగా మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రతి పక్ష పార్టీల నాయకులు జనసేన వైపు మొగ్గు

జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుంది

జనసేన పార్టీ జాయిన్ కమిటీ సభ్యులు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలని 5 వ ఫేస్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కుకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి, మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గోపాల్ నగర్ లో యూత్ ఫోర్స్ వారు నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొని రక్త దాన శిబిరంని ప్రారంభించి జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ జనసైనికులు, కళ్యాణ్ అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో రాత్రి నుండి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్నారని, జనసేన పార్టీ తెలంగాణ లో బలపడుతుందని, పవన్ కళ్యాణ్ పాలన ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి పాలక, ప్రతి పక్ష పార్టీల నుండి చోటా, బడా నాయకులు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావినూతల గ్రామంలో దివంగత మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు....

వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు గనపారపు మురళి ముదిరాజ్....

అభిమానులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న నాయకులు...

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని బోనకల్ మండలం రావినూతల గ్రామంలో వైఎస్సార్‌సిపి నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు గనపారపు మురళి ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ పయనించాలని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు గణపారపు వెంకటేశ్వర్లు, ఎస్.డి. సర్వర్ మియా, షేక్ సద్దాం, మౌలాలి, గోపిలతో పాటు పలువురు వైఎస్సార్ అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు అంజలి ఘటించారు.

బోనకల్ శాంతి నిలయంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...

అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేసిన జనసేన నాయకులు...

పవన్ కళ్యాణ్ నిజాయితీ రాజకీయాలు యువతకు స్ఫూర్తి: మధిర పిఓసి తాళ్లూరి దేవిడ్...

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ మండల కేంద్రంలోని 'శాంతి నిలయం' అనాథ ఆశ్రమంలో జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పిల్లల మధ్య కేక్ కట్ చేసి, వారికి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ మధిర నియోజకవర్గం పిఓసి మెంబర్ తాళ్లూరి దేవిడ్ మాట్లాడుతూ... నీతి, నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ పవన్ కళ్యాణ్ నేటి యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనుక్షణం ప్రజల శ్రేయస్సు, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పాటుపడే తమ ప్రియతమ నాయకుడు పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ల పాటు సుఖశాంతులతో, సంపూర్ణ ఆరోగ్యంతో విలసిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాల్లో జనసేన పార్టీ ఒక తిరుగులేని బలమైన రాజకీయ శక్తిగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కోఆర్డినేటర్ సజ్జనపు శ్రీనివాసరావు, మండల ప్రముఖ నాయకులు ఎస్కే బాజీ, షేక్ హమీద్, పున్నం సతీష్, సంఘపు నరేంద్రలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కవిత అడిగిన ప్రశ్నలు ఏంటీ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం ఏంది?

కవిత కి అన్యాయం చేసిందే కాక ఆమెపైనే విమర్శలా?
కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై పోరాటం చేస్తోంది కవిత ఒక్కరే
ఆత్మ విమర్శ మాని తప్పుడు విధానాలు అవలంబించటంతోనే బీఆర్ఎస్ కు ఈ దుర్గతి
టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి

తెలుగుజ్యోతి హైదరాబాద్, సెప్టెంబర్ 22:

రాష్ట్రంలో అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ లను ప్రశ్నిస్తూ ప్రజల కోసం పనిచేస్తోంది ఒక్క టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి చెప్పారు. ప్రతిపక్ష పాత్ర సరిగ్గా నిర్వహించటం లేదంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత చేస్తున్న విమర్శలు బీఆర్ఎస్ పార్టీకి నిద్ర లేకుండా చేస్తున్నాయన్నారు. ఆ ఫ్రస్ట్రేషన్ లోనే కవిత గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దిగజారి వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 31 న నిజామాబాద్ లో టీఆర్ఎస్ నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభ లో కవిత గారు మాట్లాడిన అంశాలపై సమాధానం చెప్పటం చేతకాక ఆమె కాంగ్రెస్ కోసం పనిచేస్తుందంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని నవీన్ ఆచారి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై ఈ రాష్ట్రంలో కవిత మాత్రమే పోరాటం చేస్తున్నారని చెప్పారు. కవిత ఆరోపణలపై ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారని...దాని వల్ల బీఆర్ఎస్ కే నష్టం జరుగుతుందని నవీన్ ఆచారి చెప్పారు.

కవిత ఓటమిపై రివ్యూ ఎందుకు చేయలే?

నిజామాబాద్ లో జరిగిన పాంచజన్య సంకల్ప సభలో కవిత చేసిన ఆరోపణలపై రివ్యూ చేసుకోవాల్సిన బీఆర్ఎస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని నవీన్ ఆచారి మండిపడ్డారు. నిజామాబాద్ ఎంపీగా కవిత ఓటమి పాలైనప్పుడు ఓటమికి కారణమేమిటంటూ ఎందుకు రివ్యూ చేసుకోలేదని ఆయన ప్రశ్నించారు. అప్పుడు ఇంఛార్జ్ మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పెద్దలు ఎందుకు రివ్యూ నిర్వహించలేదో చెప్పాలన్నారు. నాటి నుంచే బీఆర్ఎస్ పతనం మొదలైందని ఆ తర్వాత నుంచే ఆ పార్టీకి వరుసగా పరాజయాలు ఎదురయ్యాయని గుర్తు చేశారు. ప్రశాంత్ రెడ్డి ఇంఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడే కామారెడ్డిలో కూడా కేసీఆర్ ఓడిపోయారన్నారు. అప్పుడే నిజాయితీగా పారదర్శకంగా రివ్యూ చేసుకోని ఉంటే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టి ఉండేదని కాదని నవీన్ ఆచారి చెప్పారు. కవిత ఓటమికి కారణమైన నేతలే ఇప్పుడు ఆమె గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బాల్కొండ నుంచి పెద్ద ఎత్తున కవిత పై పోటీ చేసిన రైతులతో ప్రశాంత్ రెడ్డి మాట్లాడి వాళ్లను పోటీ నుంచి ఎందుకు తప్పించలేని నవీన్ ఆచారి ప్రశ్నించారు. కవిత ఓడిపోయిన తర్వాత ఆ రైతులను పార్టీలోకి తీసుకోని వాళ్లకు నామినేటేడ్ పదవులు ఇప్పించలేదా అని ప్రశ్నించారు. అప్పుడు కవిత ని కుట్ర చేసి ఓడించిన వాళ్లే ఇప్పుడు ఆమె కాంగ్రెస్ కోసం పనిచేస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కవిత గారు మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన చెప్పారు. సింగరేణి కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, వెలుగుమట్ల బాధితులకు అండగా కవిత ఉన్నారని గుర్తు చేశారు. ప్రజల కోసం పోరాటం చేయాల్సిన బీఆర్ఎస్ ఆ బాధ్యతను మరిచినందుకే బీఆర్ఎస్ ను కవిత ప్రశ్నిస్తున్నారన్నారు.

కేసీఆర్ మాటకు వ్యతిరేకంగా విమర్శలా?

కవిత ని పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత ఆమె అడిగిన ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ నేతలు ఇష్టారీతిన కామెంట్లు చేస్తున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన కేసులో కవిత పాత్ర ఏమీ లేదని స్వయంగా కేసీఆర్ చెప్పిన తర్వాత కూడా నిరంజన్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు లాంటి నాయకులు ఆమెను లిక్కర్ రాణి అంటూ ఎలా సంబోధించారని నవీన్ ఆచారి ప్రశ్నించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్ కి నోటీసులు ఇచ్చినప్పుడు స్పందించినట్లుగా లిక్కర్ పాలసీ అంశంలో కవిత కి పార్టీ ఎందుకు అండగా లేదని ప్రశ్నించారు. ఆ రోజు బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లో తలొగ్గేదీ లేదని కవిత కచ్చితంగా చెప్పటం కారణంగానే ఆమెపై కుట్ర చేసిన కేసులతో ఇబ్బంది పెట్టిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా అని నవీన్ ఆచారి నిలదీశారు. పైగా షోకాజ్ నోటీసులు ఇవ్వకుండానే పార్టీ నుంచి కవిత ని సస్పెండ్ చేయటం ఏం న్యాయమన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కవిత గారికి ఇచ్చిన నోటీసులకు సమాధానం చెప్పలేదని మాట్లాడారని...కానీ వారికి నోటీసులు ఇవ్వకుండానే సస్పెండ్ చేశారని తెలుసుకోవాలని సూచించారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు చేసిన యాక్సిడెంట్ విషయంలో పోలీసుల అత్యుత్సాహంపై కవిత మాట్లాడారని నవీన్ ఆచారి గుర్తుచేశారు. తప్పును తప్పు అంటూ రాజకీయాలను హుందాగా చేస్తున్న కవిత గారి పై చిల్లర కామెంట్లు చేస్తున్నారన్నారు.ఈ అన్ని అంశాలపై ఆత్మ విమర్శ

చేసుకోవాల్సింది పోయి...ప్రశ్నించిన కవిత పై బీఆర్ఎస్ సోషల్ మీడియా వ్యక్తిగత విమర్శలకు దిగటం సిగ్గుచేటన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా దిగజారి వ్యక్తిగత విమర్శలు మాని...రాజకీయంగా ఎదుర్కోవాలని సూచించారు. జెన్ జీ కాలంలో ఇలాంటి చౌకబారు రాజకీయాలను బీఆర్ఎస్ మానుకోవాలన్నారు.

పసుపు బోర్డుతో పైసా ప్రయోజనం లేదు

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు పేరుతో రైతులను వంచించారన్నారు. పసుపు బోర్డు తో రైతులకు పైసా ప్రయోజనం లేదన్నారు. ప్రజలను ఏమార్చి గోడకు బోర్డు వేశారే తప్ప ఏమీ చేయలేదన్నారు. నాలుగేళ్లకు ఒకసారి పెరిగే పసుపు ధరను తాము పెంచినట్లు గొప్పలు చెప్పుకుంటారని విమర్శించారు. దమ్ముంటే ఏటా పసుపు రైతులు కోరినట్లు మద్దతు ధర ఇస్తారా చెప్పాలంటూ నిలదీశారు. ఇకనైనా రైతులను మోసం చేసే కుట్రలను అర్వింద్ మానుకోవాలన్నారు.

నిజామాబాద్ ప్రజల గుండెల్లో కవితమ్మ

నిజామాబాద్ ప్రజల గుండెల్లో కవితమ్మకు సుస్థిరం స్థానం ఉందని నవీన్ ఆచారి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా తన ప్రాంతానికి ఆమె చేసిన సేవలను ప్రజలు ఎప్పుడు మర్చిపోరన్నారు. కవిత పై జిల్లా ప్రజలకు ఎంత అభిమానం ఉందో మొన్నటి పాంచజన్య సంకల్ప సభ తో అర్థం చేసుకోవచ్చన్నారు. పార్టీ పెట్టిన 4 నెలల తర్వాత నిజామాబాద్ కు వచ్చిన కవిత సొంత ప్రజలను చూసి భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారన్నారు. ఆమె కంటితడి పెట్టుకోవటం చూసి మహిళలంతా ఆవేదన చెందారని చెప్పారు. ఈ అభిమానం ప్రజల గుండె లోతుల నుంచి వచ్చిందని చెప్పారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో పసుపు బోర్డు కోసం, జిల్లా సమస్యలు, తెలంగాణ సమస్యలపై ఆమె అలుపెరగని పోరాటం చేశారన్నారు. అందుకే ఈ ప్రాంత ప్రజలకు కవిత పై ఎనలేని ప్రేమ ఉందన్నారు. పాంచజన్య సంకల్ప సభను పెద్ద ఎత్తున సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ నవీన్ ఆచారి కృతజ్ఞతలు చెప్పారు.

బీజేపీ నేతలపై కాంగ్రెస్ శ్రేణుల దాడులను ఖండిస్తూ అమీన్ పూర్‌లో నిరసన..

నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడి నివాసం, రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దాడులపై ఆగ్రహం

అమీన్ పూర్: సెప్టెంబర్ 2 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడ్డాయంటూ ఆరోపిస్తూ అమీన్ పూర్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంతో పాటు రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై ఇటీవల జరిగిన దాడులను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల సాయి శ్రవణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలోనే పరిష్కరించుకోవాలని, ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యాలయాలపై దాడులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని అన్నారు.బీజేపీ నాయకులపై దాడులు చేయడం ద్వారా పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ శ్రేణులను హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, హింసాత్మక ఘటనలకు తావు లేకుండా రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగినా వెనక్కి తగ్గేది లేదని, ప్రజా సమస్యలపై ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ కొండ లక్ష్మణ్, రఘు పటేల్, దళిత మోర్చా అధ్యక్షుడు ఎ. లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజులైన అభివృద్ధి శూన్యం.

రాష్ట్రాన్ని స్వర్గధామం చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ సర్వనాశనం చేసింది: ఎమ్మెల్యే.
420 హామీల బ్యానర్ ప్రదర్శనలో పాల్గొన్న గూడూరు మహేష్ గౌడ్.

నాగారం,సెప్టెంబర్ 2(తెలుగుజ్యోతి)

అధికారంలోకి రాగానే వందరోజుల్లో రాష్ట్రాన్ని స్వర్గధామం చేస్తానని కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల లో సర్వనాశనం చేసిందని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.బుధవారం నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 420 హామీల బ్యానర్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలను నభ్యపెట్టి అధికారంలోకి రాగానే హామీలను అమలు చేస్తామని మాయమాటలను చెప్పి మోసం చేశారని విమర్శించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్,మోకు జగన్మోహన్ రెడ్డి,కొమిరెల్లి సుధాకర్ రెడ్డి,గూడూరు మహేష్ గౌడ్,కౌకుట్ల కృష్ణారెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, గణపురం వెంకట్ రెడ్డి, పెంటయ్య గౌడ్, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్,పాలకుర్తి సంపత్, విగ్నేష్,నాగేష్ గౌడ్,గండి అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గార్లపాడు పాఠశాలలో శ్రీ గంధం వంశీ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ...

వంశీ అన్న ఆశయ సాధనే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు
కొనసాగిస్తాం:ట్రస్ట్ వ్యవస్థాపకులు గంధం ఆనంద్...

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి:

గంధం వంశీ మెమోరియల్ ట్రస్ట్ తమ నూతన సేవా కార్యక్రమాలను గార్లపాడు మండల ప్రజా పరిషత్ పాఠశాల నుంచి ఘనంగా ప్రారంభించింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు గంధం ఆనంద్, గంధం పుల్లయ్యల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గంధం ఆనంద్ మాట్లాడుతూ...

గతంలో గార్లపాడు స్కూల్ మనగడ కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం వంశీ అన్నయ్య ఎంతో పోరాటం చేశారని గుర్తుచేశారు.అప్పట్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పాఠశాల పునఃప్రారంభం కాలేదని, అయితే ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరగడంతో స్కూల్ తిరిగి ప్రారంభమవ్వడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ శుభపరిణామాన్ని పురస్కరించుకుని తమ మొదటి కార్యక్రమాన్ని ఈ స్కూల్ విద్యార్థులకు సహాయం చేయడంతోనే మొదలుపెట్టామని చెప్పారు. వంశీ అన్న ఆశయాలను, ఆయన ఆలోచనా విధానాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆనంద్ తెలిపారు. గతంలో వంశీ నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని, రాబోయే రోజుల్లో సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని వినూత్న సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,

అంగన్వాడీ టీచర్, దారెల్లి అరుణలతో పాటు గార్లపాడు అంబేద్కర్ యూత్ ప్రతినిధులు కనకపూడి కళ్యాణ్, కోటి, ఏసురాజు, రఘు, రాకేష్, కమల్ రాజ్, విష్ణు, చరణ్, భార్గవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైద్య రంగంలో మరో ముందడుగు

ప్రారంభించిన మేడ్చల్--మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
దూలపల్లిలో సైంటిఫిక్ ఆర్థో న్యూరో సెంటర్ ప్రారంభం

తెలుగు జ్యోతి న్యూస్ దూలపల్లి, సెప్టెంబర్ 2

దూలపల్లి డివిజన్ పరిధిలో వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆర్థోపెడిక్, న్యూరో సంబంధిత సమస్యలకు మెరుగైన వైద్య సేవలను స్థానికంగానే అందించాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సైంటిఫిక్ ఆర్థో న్యూరో సెంటర్ను మేడ్చల్--మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అశోక్ చంద్రు రాజేష్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దూలపల్లి, కొంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్, న్యూరో సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆధునిక వైద్య సదుపాయాలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా స్థానికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు. వైద్య రంగంలో సాంకేతికత, నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

ప్రజలకు చేరువగా వైద్యం

సైంటిఫిక్ ఆర్థో న్యూరో సెంటర్ అందుబాటులోకి రావడంతో దూలపల్లి, కొంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్థోపెడిక్, న్యూరో సంబంధిత వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గనున్నాయి. స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతం వైద్య సేవలకు మరింత కేంద్రంగా మారే అవకాశం ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర.

న్యూఢిల్లీ : మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి.భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు,

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

420 హామీలకు 420 అడుగుల బ్యానర్‌తో నిరసన

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ధర్నా

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన ధర్నాకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ నేతృత్వం వహించారు. 420 హామీలకు 420 అడుగుల బ్యానర్ ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కూటీలు, విద్యాభరోసా కార్డు, మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, వాటి అమలు పరిస్థితిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు గత ప్రభుత్వంపై, మాజీ సీఎం కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతూ అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కేపీ వివేకానంద్ ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

"ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ సర్కార్‌ను వదిలే ప్రసక్తే లేదు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది" అని కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ నిరసనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రుణాలు అందుబాటులోకి

నూతన టాటా హిటాచీ (జెసిబి) కొనుగోలు చేసిన మాదారం పరంధాములు గౌడ్

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 2 తెలుగు జ్యోతి

కొత్తూరు మున్సిపాలిటీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ప్రాంతీయ మేనేజర్ ఎల్. శీలా, కొత్తూరు శాఖ మేనేజర్ కే. ఉదయశ్రీ సూచించారు. జడ్చర్లలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహబూబ్‌నగర్ ప్రాంతీయ మేనేజర్ ఎల్. శీలా, కొత్తూరు శాఖ మేనేజర్ కే. ఉదయశ్రీ సహకారంతో పరంధాములు గౌడ్ నూతన టాటా హిటాచీ (జెసిబి)ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

డిపాజిట్లపై ఆకర్షణీయ వడ్డీ

రీజినల్ మేనేజర్ శీలా మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాలకు రుణాలు వివిధాగా అందిస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన సహస్ర పథకం ద్వారా కూడా ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు వివరించారు. జెసిబి కొనుగోలుకు అభినందనలు బ్యాంకు రుణాన్ని సద్వినియోగం చేసుకుని నూతన టాటా హిటాచీ (జెసిబి) కొనుగోలు చేసిన పరంధాములు గౌడ్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అనురాధ కృష్ణ గౌడ్, నాయకులు విష్ణుమూర్తి, వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, రవి నాయక్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో ఏస్‌రాక్ పిసి కా0పోనెట్ నూతన బ్రాండ్ విడుదల

తెలుగు జ్యోతి రాజా 2 హైదరాబాద్:

ప్రముఖ గణక యంత్ర పరికరాల సంస్థ ఏస్‌రాక్ భారత విపణిలో తన ఉత్పత్తుల శ్రేణిని మరింత విస్తరించింది. నగరంలోని బేగంపేటలో గల విశాల్ పెరిఫెరల్స్ లో బుధవారం నూతన విద్యుత్ సరఫరా పరికరాలను, ద్రవ శీతలీకరణ పరికరాలను ఘనంగా ఆవిష్కరించింది.

ఈ ఘన ఆవిష్కరణ కార్యక్రమానికి విశాల్ పెరిఫెరల్స్ అధినేత వికాస్ హిసారియా, ఏస్‌రాక్ భారత ప్రాంతీయ విక్రయ నిర్వాహకులు ప్రకాశ్ నాయక్, ప్రణవ్ సింగ్, ఏస్‌రాక్ భారత విపణి విభాగ అధిపతి అంకిత్ తో పాటు ప్రముఖ నటీమణులు ప్రీతి సుందర్, రితికా చక్రవర్తి తదితరులు హాజరయ్యారు. భారతదేశంలో నానాటికీ పెరుగుతున్న అధిక శక్తి గల గణక యంత్రాలకు, ఆటల గణక యంత్రాలకు, వృత్తి నైపుణ్య వ్యవస్థలకు గల గిరాకీని దృష్టిలో ఉంచుకుని ఏస్‌రాక్ తన ఉత్పత్తుల జాబితాను విస్తరిస్తోంది. ఇందులో భాగంగానే ఈ నూతన పరికరాలను విపణిలోకి తెచ్చింది. నూతన ఉత్పత్తులు మెరుగైన పనితీరును, నమ్మదగిన విద్యుత్ సరఫరాను, సమర్థవంతమైన శీతలీకరణను అందించేందుకు రూపొందించబడ్డాయి. ముఖ్యంగా ఆటలకు, అధిక శక్తి గణనకు, ఆధునిక గణక యంత్రాల కూర్పులకు ఇవి ఎంతో అనుకూలంగా ఉంటాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాల్ పెరిఫెరల్స్ తో కలిసి నిర్వహించిన ఈ ఆవిష్కరణ ద్వారా భారతదేశంలో ఏస్‌రాక్ ఉత్పత్తులకు మరింత విస్తృత విపణిని కల్పించడంతో పాటు గణక యంత్ర వినియోగదారులకు అత్యాధునిక పరికరాల ఎంపికను అందించే దిశగా మరో ముందడుగు వేసింది.

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై యస్ ఆర్ కు ఘన నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ శనగల ధనరాజు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ ఏనుగులు బొమ్మ చౌరస్తాలోని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన నిజాంపేట మాజీ డిప్యూటీ మేయర్ శనగల ధనరాజ్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని వైయస్ (వెంకట్), రవి ప్రసాద్, వెంకట్రావు, మహబూబ్, ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే పరమావధిగా జీవించిన మహానేత వైఎస్సార్

రాజన్నకు మరణం లేదు..ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు: వినయ్ ముదిరాజ్

బాలానగర్, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఫతేనగర్‌లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వినయ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్సార్ ప్రజల సంక్షేమాన్నే పరమావధిగా భావించి, పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం పరితపించిన రాజన్నకు మరణం లేదని, ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేసి వ్యవసాయ రంగానికి వైఎస్సార్ కొత్త ఊపిరి పోశారని వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల జీవితాల్లో ఆయన సేవలకు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం, పాలనా విధానం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ సీనియర్ నాయకులు, టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ కోఆర్డినేషన్ సెక్రటరీ సూరజ్ తివారి, మాజీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు క్రాంతి, వెల్డింగ్ నర్సింగ్, అరుణ్, కిట్టు, అహ్మద్, నవ్వేథ్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తా... పెచ్చెట్టి మురళి రామకృష్ణారెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 02 (తెలుగు జ్యోతి) :

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని కాలేయ మార్పిడి కి సంబంధించి వ్యాధితో బాధపడుతున్న బాలుడికి బీసీ యువసేన జాతీయ అధ్యక్షులు, శేర్లింగంపల్లి నియోజకవర్గం జనసేన నేత పెచ్చెట్టి మురళి రామకృష్ణారెడ్డి అండగా నిలిచారు. కూకట్ పల్లి సిబిసిఐడి కాలనీలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమురి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బాలుడి తండ్రికి 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణలో మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళనున్నామని రాబోయే కార్పొరేషన్ తో పాటు 2029 లో జరగబోయే ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీ చేసి ఎమ్మెల్యేలను గెలిపించుకొని పవన్ కళ్యాణ్ కు బహుమతిగా అందజేస్తామని అన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఎందరో ఇండ్లలో ఆయన వెలుగులు నింపారని రెండు ఏళ్లలోనే ఇంత చేస్తే ముఖ్యమంత్రిగా ఆయన ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆ దిశగా జనసైనికులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నేమురి శంకర్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు.

సరుబుజ్జిలి మండలంలో ఘనంగా "డిప్యూటీ సీఎం" జన్మదిన వేడుకలు

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సరుబుజ్జిలి మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రొట్టవలస గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సరుబుజ్జిలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం పార్టీ పిలుపు మేరకు సరుబుజ్జిలి మండల కేంద్రం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఆముదాలవలస నియోజకవర్గ కేంద్రంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ జాయింట్ కన్వీనర్ బగ్గు అప్పలరాజు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సంఘంశెట్టి తేజేశ్వరావు, తులగపు ధనుంజయ్ రావు, కాగితపల్లి రాంబాబు, మూడడ్ల శ్రీనివాస్, ఊటపల్లి అప్పారావు, మూడడ్ల సత్యనారాయణ, గొల్లపల్లి శ్రీధర్, వాడాడ ఎర్ర నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగాగంటా శివారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా సేవలో గంటా శివారెడ్డి మరింత
ముందుకు సాగాలి: కొలన్ హన్మంత్ రెడ్డి
గంటా శివారెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను
అధిరోహించాలి: హన్మంత్ రెడ్డి
సేవా రంగంలో ముందుకు సాగుతున్న గంటా
శివారెడ్డికి కాంగ్రెస్ నేతల అభినందనలు
పార్టీ కోసం శ్రమిస్తున్న గంటా శివారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు
గంటా శివారెడ్డి సేవలు అభినందనీయం..
భవిష్యత్తులో పెద్ద నాయకుడిగా ఎదగాలి
ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలి: కొలన్ హన్మంత్ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ మహాదేవపురం సెప్టెంబర్ 2:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహాదేవపురం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శివారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా శివారెడ్డికి హన్మంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం గంటా శివారెడ్డి చేస్తున్న కృషి, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న తీరు అభినందనీయమన్నారు. ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పెద్ద నాయకుడిగా ఎదగాలని హన్మంత్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం గంటా శివారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని హన్మంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గంటా శివారెడ్డిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు షఫీ, అష్టల్, అజామ్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జనసైనికులు మధ్య "జనసేన అధినేత " జన్మదిన వేడుకలు

ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో
జనసేన నాయకులతో భారీ బైక్ ర్యాలీ...

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమదాలవలస బ్రిడ్జి డౌన్ జంక్షన్ నుంచి మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలతో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అమ్మ ఫంక్షన్ హాల్‌లో పవన్ కళ్యాణ్ యువజన విభాగం ఏర్పాటు కార్యక్రమాన్ని ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా వీక్షించారు. అనంతరం భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి జన్మదిన వేడుకలను ఘనంగా ముగించారు.పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ...పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించాం. ముఖ్యంగా రక్తదాన శిబిరం ద్వారా ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా రక్తాన్ని అందించడం ఎంతో సంతృప్తినిచ్చింది.మహా బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు చూపించిన స్పందన ఎంతో ఆనందాన్ని

కలిగించింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా క్రమశిక్షణతో ర్యాలీని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు.పవన్ కళ్యాణ్ ఎప్పుడూ యువత, ప్రజా సేవ, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాల స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ కార్యక్రమాలకు సహకరించిన పోలీసు వారికి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులకు, జనసేన నాయకులు మరియు కార్యకర్తలకు, రక్తదాతలకు, బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా, సేవా కార్యక్రమాలతో విజయవంతం చేసిన ఆమదాలవలస నియోజకవర్గ ప్రజలకు, జనసేన కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేడాడ రామ్మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు (కేఎంఆర్),సరుబుజ్జిలి జనసేన మండల పార్టీ అధ్యక్షులు మరియు (పి ఎ సిఎస్) డైరెక్టర్ పైడి మురళీమోహన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ వాదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

273వ డివిజన్‌లో సమస్యలపై పర్యటించిన బీజేపీ నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

సీఎం సి పరిధిలోని నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ 273 వ డివిజన్ లోని సమస్యలపై మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి నిజాంపేట్ -- 273వ డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్ తో కలిసి సమస్యలపై కాలనీలలో పర్యటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమతి కొల్లి మాధవి , హెచ్ఏఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి పాల్గొన్నారు నిజాంపేట్ -- 273వ డివిజన్ అధ్యక్షులు ఎన్. ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ముందుగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్ సర్కిల్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి.అనంతరం ఎస్ఐఆర్ రెండవ విడత కార్యక్రమంపై డివిజన్ నాయకులు మరియు బీఎల్ఏ-2లతో సమావేశం నిర్వహించి, అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు, ఓటరు జాబితాల పరిశీలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.తదనంతరం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ విద్యుత్ సమస్యలపై ప్రజలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. రాజీవ్ గాంధీ నగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఎంపీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులను రాబోయే వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, దాసి నాగరాజు, సుమన్ రావు, శేఖర్ యాదవ్, శివాజీ రాజు, శ్రీనాథ్, విజయలక్ష్మి సుబ్బారావు, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్, సాయి కృష్ణారెడ్డి, గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, అమర్, శరత్, కళ్యాణ్ చక్రవర్తి, భార్గవి రెడ్డి, గజ్జల సంతోష్, కాసాని సంతోష్, ప్రహ్లాద్, కౌశిక్ నాయుడు, భూపాల్, అజయ్, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, కట్ట కుమార్ పవన్, వెంకట్, రామరాజు, వేణుమాధవ్, ఆంజనేయులు, వేణు, ఆదినారాయణతో పాటు నిజాంపేట్ సర్కిల్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ చౌరస్తా లో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమ ప్రదాత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వై ఎస్ ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , వైయస్ఆర్సీపీ నాయకురాలు లక్ష్మీపార్వతి, శ్యామల, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ల్ చిట్ల దివాకర్, కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి 276 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి), బండారు లేఔట్ డివిజన్ అధ్యక్షుడు వాసు వరగాని, బాచుపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

కాంగ్రెస్ అరాచకాన్ని సహించేది లేదు-బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు

సంతు రవి దాస్ ను అవమానించడంతో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ తగలపెట్టిన బిజెపి ఎస్సీ మోర్చా

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ 273 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ అంబేద్కర్ విగ్రహం బాబు జగజీవన్ రావు విగ్రహం దగ్గర ఆదివారం సంత్ రవిదాస్ చిత్రపటంపై కాంగ్రెస్ నాయకులు నల్ల రంగు చల్లడంపై బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దక్షిణాన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు అప్రజాసానిక కాంగ్రెస్ అరాచకాన్ని సహించేది లేదని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. మంగళవారం మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీనిం చాయని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నష్టపోయిన బాధితులను పరామర్శించడానికి వెళ్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని జిల్లా అధ్యక్షుల ఇళ్లల్లోకి వెళ్లి మహిళలను విచక్షణారహితంగా కాంగ్రెస్ శ్రేణులు గాయపరుస్తున్నారని ఇదెక్కడ ప్రజాస్వామ్యం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు!ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ సమాజమంతా దేవుడిగా కొలుసుకునే గురు సంత్ రవిదాస్ చిత్రపటానికి నల్ల రంగు పూయటం హేయమైన దుశ్చర్య అని ప్రభుత్వం ఈ విధమైన సంఘటన ను ప్రోత్సహిస్తే భారతీయ జనతా పార్టీ రెండింతలు ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్ల రంగు పూసిన యువజన కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారిపై అట్రాసిటీ కేసును నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కె.సుధాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అమిత్, బిజెపి అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, బిజెపి ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సభ్యులు, మోచి సమాజ ప్రతినిధులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల వైఫల్యాలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదురుగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ధర్నా

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ఆరు గ్యారంటీల అమలు కోసం బిఆర్ఎస్ భారీ ధర్నా

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణం న్యూస్. సంగారెడ్డి పట్టణంలో నీ కలెక్టరేట్ కార్యాలయం ముందు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ,1000/రోజుల పాలనపై మరియు ఆరు గ్యారంటీల అమలు లో వైఫల్యాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ నిజమా తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువకులు రైతులు మహిళలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో పాటు, పట్న మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్, కాసాల బుచ్చిరెడ్డి సి డి సి మాజీ చైర్మన్ ,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, డాక్టర్ శ్రీహరి, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, మండల పట్టణ పార్టీఅధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సర్పంచులు మాజీ సర్పంచులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

లెక్చరర్ అంతోటి తిరుపతిరావును ఫోన్ లో పరామర్శించిన స్వేరోస్ అధినేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్....

నేరుగా నివాళులర్పించిన మధిర స్వేరోస్ బృందం...

మధిర ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అంతోటి తిరుపతిరావు తండ్రి గోపాలరావు గ్రామం బోనకల్ మంగళవారం రాత్రి 10:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. తీవ్ర అనారోగ్యం మరియు వృద్ధాప్య సమస్యలతో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.?ఈ విషాద వార్త తెలుసుకున్న స్వేరోస్ వ్యవస్థాపకులు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బుధవారం నాడు లెక్చరర్ తిరుపతిరావుకు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపాలరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు తన వైపు నుండి కొండంత అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.?అనంతరం మధిర నియోజకవర్గం స్వేరో కమిటీ ప్రతినిధులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.?హాజరైన వారు మధిర నియోజకవర్గ స్వేరో అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ మరియు ఇతర స్వేరో కమిటీ సభ్యులు తిరుపతిరావు నివాసానికి చేరుకుని గోపాలరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతిరావుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, లెక్చరర్లు, గ్రామస్తులు పాల్గొని అంతిమ నివాళులు అర్పించారు.

గోవిందపురంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు...

చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వైస్సార్సీపీ నాయకులు...

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తెలంగాణ వైఎస్సార్‌సీపీ బోనకల్ మండల నాయకులు ఇరుగు జానేషు మాట్లాడుతూ... వైఎస్సార్ అంటే కేవలం ఒక పేరు కాదని, అదొక తిరుగులేని చరిత్ర అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఉచిత విద్య, రైతులకు ఉచిత విద్యుత్, రూ.2లకే కేజీ బియ్యం పథకాలు,ఓఆర్ఆర్ వంటి ప్రతిష్టాత్మక అభివృద్ధి ప్రాజెక్టులు ప్రజల గుండెల్లో ఆయనను అమరుడిగా నిలిపాయని పేర్కొన్నారు.మహానేత భౌతికంగా మనకు దూరమైనా, ఆయన అందించిన సంక్షేమ పాలన, జ్ఞాపకాలు చిరకాలం గుర్తుండిపోతాయని తెలిపారు.?ఈ నివాళి కార్యక్రమంలో ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్.కె. షరీఫ్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే నభి సాహెబ్, ఎస్కే రెహమాన్, గోవిందపురం గ్రామ నాయకులు సుహాసిని, ఇరుగు బిక్షం, పార్టీ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోత్స్న నవీన్ ల పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తెలుగు జ్యోతి దినపత్రిక 2 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, చెర్ల గోపులారం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, శ్రీమతి + జోత్స్న నవీన్ ల పెళ్లి రోజు చర్ల గోపులారంలోని వారి నివాసంలో నిర్వహించారు. పెళ్లిరోజు సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, గుంతపల్లి మహేశ్వరి సతీష్ గ్రామ సర్పంచ్, గొల్ల పుణ్యమ్మ రాములు యాదవ్ ఉప సర్పంచ్, పంచాయతీ మెంబర్ డి సుజాత విద్యానందం, ఎం వీరమణి కిష్టయ్య, అంతయపల్లి రవి పంచాయతీ సభ్యులు, జి సతీష్ నాయకులు, పోతురాజు బాల్ రాజ్ గౌడ్ ,శ్రీ శ్రీకాంత్, జి లక్ష్మయ్య మాజీ మెంబర్, డి అరుణ్ ,జి ప్రదీప్, పి శాంతి కుమార్,ఏ చందు, పి సుహాస్, జి సామెల్, మరియు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని.. వెయ్యి రోజులుగా నరకం చూపిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మహా ధర్నా

420 అడుగుల ఫ్లెక్సీతో నెరవేర్చని హామీల ప్రదర్శన

భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (తెలుగు జ్యోతి):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ చౌరస్తాలో మహా ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు స్వర్గం చూపిస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు నరకం చూపించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన ప్రజలకు నిరాశ, నిస్పృహను మిగిల్చిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అబద్ధాలు, అజ్ఞానం, అరాచకం, అవినీతి పెరిగిపోయాయని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

420 అడుగుల ఫ్లెక్సీతో వినూత్న నిరసన

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చి అమలు చేయని హామీలను 420 అడుగుల భారీ ఫ్లెక్సీపై ముద్రించి షాద్‌నగర్ చౌరస్తాలో ప్రదర్శించారు. హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించేందుకు ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిని ప్రజలకు తెలియజేసేలా ఫ్లెక్సీని రూపొందించారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని నాయకులు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, కొత్తూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు.అలాగే కొత్తూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, నందిగామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగీరథ శ్రీనివాస్, బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా, మోత్కులగూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య, బండి మల్లేష్, మాజీ సర్పంచులు బండి నీలమ్మ రాజు, శ్రావణ్ పట్వారి, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్, రెడ్డి మోడీ శేఖర్, పెట్రోల్ బంక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు వైఫల్యాలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదురుగా
సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్నం మాణిక్యం
డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్.
కాసాల బుచ్చిరెడ్డి సిడిసి మాజీ వైస్ చైర్మన్.
ఈ నరహరి రెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్.
డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డాక్టర్ శ్రీహరి రాష్ట్ర నాయకులు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను
వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు
420 హామీలను నెరవేర్చాలని భారీ ధర్నా

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనపై మరియు ఆరుగారంటీల అమలులో వైఫల్యాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పాల్గొన్నారు. మరియు, కాసాల బుచ్చిరెడ్డి సిడిసి మాజీ చైర్మన్, ఈ నరహరెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్, కోడూరు రమేష్ ఏఎంసీ మాజీ చైర్మన్,డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, నీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, చింత సాయినాథ్ రాష్ట్ర యువనాయకులు.ఏం విటల్, చక్రపాణి, సంగారెడ్డి నియోజక వర్గం, ముఖ్య నాయకులు, రాష్ట్రస్థాయి ,జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి, మంబిడల పట్టణ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువకులు రైతులు మహిళలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5న ఖమ్మంలో 'టీడబ్ల్యూజేఎఫ్' పాదయాత్ర ముగింపు సభ.. భారీగా తరలిరావాలని పిలుపు.....

టీడబ్ల్యూజేఎఫ్' పాదయాత్ర ధ్యేయం..
జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే!...
జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేవరకూ పోరాటం: టీడబ్ల్యూజేఎఫ్
నేతలు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి...

ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 02 తెలుగు జ్యోతి ప్రతినిధి;

జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇండ్ల స్థలాల సాధన లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ఈ నెల 5వ తేదీన ముగియనుంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో భారీ ముగింపు సభను నిర్వహించనున్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు.20 ఏండ్లుగా అపరిష్కృతంగానే సమస్యలు ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామన్న హామీలు ఆచరణకు నోచుకోవడంలేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు, చాలీచాలని వేతనాలతో అద్దె ఇండ్లలో గడుపుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత 20 ఏండ్లుగా ఇండ్ల స్థలాల సమస్య 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారిందని, అందుకే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఇండ్ల స్థలాల కోసం పాదయాత్రకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు.

అన్ని నియోజకవర్గాల్లో పర్యటన
అపూర్వ స్పందన...

దివంగత జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ఆగష్టు 22న ఆయన స్వస్థలమైన తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం నుండి ప్రారంభమైన ఈ యాత్ర పాలేరు, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో విజయవంతంగా కొనసాగింది.ప్రజాప్రతినిధులు, తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పిస్తూ సాగిన ఈ యాత్రకు జిల్లావ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజల నుండి బ్రహ్మరథం పట్టే స్థాయి స్పందన లభించిందని తెలిపారు.?

ఎవరికీ వ్యతిరేకం కాదు --
హాజరుకావాలని విజ్ఞప్తి...

ఈ పాదయాత్ర ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కేవలం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తమ ముఖ్య ఉద్దేశమని నేతలు స్పష్టం చేశారు. సెప్టెంబర్ 5న ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం మరియు జిల్లా కేంద్రంలో యాత్ర ముగిసి, అనంతరం ఎస్ఆర్ గార్డెన్ వద్ద సభ జరుగుతుందన్నారు. ఈ ముగింపు సభకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల జిల్లా ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

100 గజాల్లో 8 అంతస్తులు.. అక్రమ నిర్మాణాలపై బాహుబలి బుల్డోజర్ గర్జన!

అనుమతులు లేకుండా పేకమేడల్లా బహుళ అంతస్తుల నిర్మాణాలు
సుభాష్ చంద్రబోస్ నగర్‌లో అక్రమ కట్టడాలపై కూల్చివేత చర్యలు
బాధితుల ఆందోళన.. భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన కూల్చివేతలు

తెలుగుజ్యోతిశేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2:

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హఫీజ్‌పేట్ డివిజన్‌లోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. కేవలం 100 గజాల స్థలంలోనే ఎనిమిది అంతస్తుల వరకు నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం.గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా నిర్మాణాలు వెలిసినట్లు తెలుస్తోంది. నిర్మాణ నిబంధనలను పక్కనపెట్టి పేకమేడల్లా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో సంబంధిత అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు.అక్రమ నిర్మాణాలపై చర్యల్లో భాగంగా బుధవారం భారీ బాహుబలి బుల్డోజర్ సహాయంతో కూల్చివేతలను ప్రారంభించారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాల కూల్చివేత కార్యక్రమం కొనసాగింది.అయితే, తమ నిర్మాణాలను కూల్చివేయవద్దంటూ బాధితులు అధికారులను వేడుకున్నారు. తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని కూల్చివేతలను నిలిపివేయాలని కోరారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కూల్చివేతల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణ, అధికారుల సమన్వయంతో కూల్చివేతల కార్యక్రమం కొనసాగింది. అక్రమ నిర్మాణాలపై అధికారులు చేపట్టిన చర్యలకు కొందరు స్థానికులు మద్దతు తెలపగా, మరోవైపు తమ ఇళ్లను కూల్చివేయవద్దంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. భారీ బందోబస్తు మధ్య పరిస్థితిని అదుపులో ఉంచుతూ అధికారులు కూల్చివేతల కార్యక్రమాన్ని కొనసాగించారు.

గణేష్ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ షాబీర్ అలీ

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

నిజాంపేట సర్కిల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ షాబీర్ అలీ, సబ్ ఇన్స్పెక్టర్ సంధ్యారెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వినాయక నిమజ్జనం ప్రాంతాలను పెద్ద చెరువు, శ్రీరాములు కుంట పాపయ్య కుంట పరిశీలించి ఏర్పాట్లపై సమీక్షించడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ రాబోవు గణేష్ చతుర్థి సందర్భంగా గణేష్ పండగ దృష్టిలో పెట్టుకొని చెరువుల దగ్గర చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించమని ఎక్కడ కూడా నిమజ్జన సమయంలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో వినాయక చతుర్థి సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, అసెంబ్లీ మహిళా ఇన్చార్జ్ సుహాసిని శక్తి, నిజాంపేట్ డివిజన్ కన్వీనర్ శ్రీనివాస్, కోకన్వీనర్స్ అల్లాడి మహేష్ మరియు కౌశిక్ నాయుడు, నవీన్ , రాజేష్ చౌదరి, ఎల్ల స్వామి , మాధవరావు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు..

సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను
ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణంలో తేదీ 3 బి9 బి2026 న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మరియు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడును. సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాల, గ్రామాలు ,మరియు రెండు మున్సిపాలిటీలలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి ఆంజనేయులు తెలియజేశారు . కాంగ్రెస్ పార్టీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరినారు.

ప్రవేట్ స్కూల్ కోసం ప్రభుత్వ అసైన్డ్ భూమిలో వేసిన అక్రమ రోడ్డు తొలగించిన రెవిన్యూ అధికారు

దుండిగల్ రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపి ఆకుల సతీష్

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2

దుండిగల్--గండిమైసమ్మ మండలం, బరంపేట గ్రామం పరిధిలోని సర్వే నెం. 166/5లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిని షోలం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రైవేటు ప్రయోజనాల కోసం అక్రమంగా వినియోగిస్తున్నారనే25/8/26 ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు.షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు రాకపోకల సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్డును రెవెన్యూ అధికారులు బుధవారం తొలగించారు. అనంతరం సంబంధిత ప్రభుత్వ భూమిని గుర్తిస్తూ "ప్రభుత్వ భూమి" అని బోర్డు ఏర్పాటు చేసి భూమిని రక్షించే చర్యలు చేపట్టారు.ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులు, సంస్థల ప్రయోజనాలకు అక్రమంగా వినియోగించబడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. మా ఫిర్యాదుపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమ రహదారిని తొలగించి ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించిన దుండిగల్ రెవెన్యూ అధికారులకు ఆకుల సతీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ఆస్తులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223